వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
శనివారం, నవంబరు 8, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రష్యా సైన్యంలో 44 మంది భారతీయులు



న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పోరాడుతున్న రష్యా సైన్యంలో 44 మంది భారతీయులు పని చేస్తున్నారని భారత విదేశాంగ శాఖ శుక్రవారం వెల్లడించింది. 'వీలైనంత త్వరగా సైన్యం నుంచి భారతీయులను విడుదల చేయాలని రష్యా అధికారులను కోరాం. ప్రాణాంతకమైన, ప్రమాదకరమైన ఇలాంటి సైనిక ఉద్యోగాల్లో చేరొద్దని భారతీయులకు విజ్ఞప్తి చేస్తున్నాం' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం

కాలేజీల బంద్ విరమణ

ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి కోమటిరెడ్డి చర్చలతో సానుకూల పరిణామం

నిరసన కార్యక్రమాలు రద్దు





## వికారాబాద్ జిల్లా ఫ్యాక్టరీలో పేలుడు.. ఒకరి మృతి



## గ్రహణం వీడాలి.. కేసీఆర్ రావాలి: కేటీఆర్

రాష్ట్రానికి, హైదరాబాద్‌కు కాంగ్రెస్ పాలన గ్రహణంలా పట్టిందన్న కేటీఆర్

తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా సాగిందని వెల్లడి

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని విమర్శ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు

(మిగతా 2వ పేజీలో)

# కేటీఆర్, కిషన్‌రెడ్డి 'బ్యాడ్ బ్రదర్స్': సీఎం రేవంత్



## ఒక మంత్రం... ఒక శక్తి... ఒక స్ఫూర్తి

### వందేమాతరంపై ప్రధాని మోదీ

వందేమాతరం గాయం దేశ విభజనకు బీజం వేసింది" ప్రధాని మోదీ వ్యాఖ్య

వందేమాతరం స్ఫూర్తిని తిరిగి జ్వలింపజేయాలని పిలుపు

150 ఏళ్ల సందర్భంగా దేశవ్యాప్తంగా స్మారకోత్సవాలకు శ్రీకారం

ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల

దుర్గామాతలా మారి దేశ రక్షణ చేయగలం: మోదీ హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 8 : వందేమాతరం... ఒక మంత్రం, ఒక శక్తి, ఒక స్వప్నం, ఒక సంకల్పం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. "ఈ గేయం తరతరాలుగా మనకు స్ఫూర్తిని, దేశభక్తిని అందించింది" అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

"హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారు ఈ ఇద్దరే...

జూబ్లీహిల్స్‌లో ఒక్క ఓటు ఇవ్వండి, నగరాన్ని కొత్త రూపంలో చూపిస్తా"

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం పిలుపు



హైదరాబాద్, నవంబర్ 8 : "హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటున్న వారెవరో తెలుసా? అదే కేటీఆర్, కిషన్‌రెడ్డి – ఈ ఇద్దరు 'బ్యాడ్ బ్రదర్స్'. వీళ్ల వల్లే నగర అభివృద్ధి అడుగడుగునా ఆగిపోయింది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి ఒక్క ఓటు వేయండి. నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా. 2004-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వంలో, 2014-23 మధ్య బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని పోల్చి ప్రజలు నిర్ణయం తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ఓఆర్ఆర్, విమానాశ్రయం, కృష్ణా-గోదావరి నీరు, నాలెడ్జ్ సెంటర్, ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధి – ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి. మా ప్రభుత్వం రెండేళ్లలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టింది. కానీ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు లాభం ఏమీ దక్కలేదు" అని అన్నారు.

**"బీఆర్ఎస్ పాలనలో ప్రజలకేం ఒరిగింది?"**

"కేసీఆర్ కుమారుడు సీఎం కావాలని సచివాలయాన్ని కూల్చేశారు. విలాసవంతమైన భవనాలు కట్టుకున్నారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయింది. ఒక్క ఎకరాకూ నీరు ఇవ్వలేదు. ఐటీఐఆర్ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది, కానీ మోదీ-కేసీఆర్ కలసి రద్దు చేశారు. మెట్రో విస్తరణకు కూడా ప్రయత్నం చేయలేదు. ఎల్అండ్‌టీ కంపెనీని కమిషన్ల కోసం బ్లాక్‌మెయిల్ చేశారు" అని సీఎం ఆరోపించారు. హైదరాబాద్‌ను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా

(మిగతా 2వ పేజీలో)



## "రేవంత్ అంధుడైనా కావాలి... లేక పిచ్చోడైనా కావాలి": హరీశ్

కేసీఆర్ అభివృద్ధి కనపడకపోతే రేవంత్ ఎర్రగడ్డలో చేర్చాలి అని వ్యంగ్యం

పటాన్‌చెరు కొల్లూరు కేసీఆర్ నగర్ సభలో హరీశ్‌రావు ఘాటైన వ్యాఖ్యలు

కాంగ్రెస్ నేతలు మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రాజకీయంగా ఉపయోగిస్తున్నారు అని ఆరోపణ

రేవంత్ వాగ్దానాలు తాత్కాలిక మోసమని విమర్శ "కల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్‌ను మేమే ఇచ్చాం"

ముస్లింల మద్దతు కేసీఆర్‌కే కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు

సంగారెడ్డి, నవంబర్ 7 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపించకపోతే ఆయన అంధుడే,

(మిగతా 2వ పేజీలో)

## వీధి కుక్కల నియంత్రణపై 'సుప్రీం' సీరియస్: రాష్ట్రాలకు కఠిన ఆదేశాలు

రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపై వీధి కుక్కలు-పశువులు రాకుండా చర్యలు

పాఠశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రుల్లో ఎనిమిది వారాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు ఆదేశం

రెండు వారాల్లోగా మున్సిపల్ సిబ్బంది సర్వే పూర్తి చేయాలని ఆదేశం

వీధి కుక్కల స్టెరిలైజేషన్, రీలోకేషన్ తప్పనిసరి

అమలుపై అఫిడవిట్ దాఖలు చేయకపోతే తీవ్ర పరిణామాలు హెచ్చరిక



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వీధి కుక్కల సమస్యపై సుప్రీం కోర్టు గంభీరంగా స్పందించింది. రోడ్లపై, హైవేలపై, ఎక్స్‌ప్రెస్‌వేలపై కుక్కలు, పశువులు తిరగకుండా తగిన చర్యలు వెంటనే చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు స్పష్టంగా పేర్కొంది ౦ "ప్రజల భద్రతకు భంగం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా రాష్ట్రాలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. దీనిని ప్రతి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ స్వయంగా పర్యవేక్షించాలి" అని పేర్కొంది. సుప్రీం కోర్టు ఈ ఆదేశాల అమలుపై ఎనిమిది వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. పాఠశాలలు, బస్టాండ్లు,

(మిగతా 2వ పేజీలో)



## విద్య వ్యాపారం కాదు

### ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ కఠిన హెచ్చరిక

విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు

బ్లాక్‌మెయిల్ చేస్తే ప్రభుత్వం ఊరుకోదు

ఏ పార్టీతో కలిసున్నారో మాకు తెలుసు : రేవంత్

హైదరాబాద్: ప్రైవేట్ కాలేజీలు తమాషాలు చేస్తే ప్రభుత్వం చేతులు కట్టుకుని చూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,

(మిగతా 2వ పేజీలో)

## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు... ఈ విషయాన్ని జెన్ జీ యువతకు వివరిస్తా: రాహుల్ గాంధీ

నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ

ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ

మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య



నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ

(మిగతా 2వ పేజీలో)

# కేటీఆర్, కిషన్‌రెడ్డి 'బ్యాడ్ బ్రదర్స్': సీఎం రేవంత్



మార్చింది కేటీఆర్‌నేనని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. "కేటీఆర్ బావమరిది కొకైన్ కేసులో దొరికాడు – అది నిజం కాదా? పాఠశాలల వద్ద గంజాయి చాక్లెట్లు విచ్చలవిడిగా అమ్ముడవుతున్నాయి. హైడ్రా, ఈగల్ వంటి సంస్థలను అడ్డుకోవడమే వారి దుర్మార్గాలు బయటపడతాయనే భయంతో" అని రేవంత్ రెడ్డి అన్నారు. "రూ.16 వేల కోట్ల మిగులు, రూ.69 వేల కోట్ల అప్పుతో కేసీఆర్‌కు రాష్ట్రం అప్పగించాం. ఆయన పదేళ్లలో రూ.8.11 లక్షల కోట్ల అప్పు చేసి మాకు వదిలారు. రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ ఎక్కడ ఖర్చు చేశారు? కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీబీఐ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదు?" అని ప్రశ్నించారు. "హైదరాబాద్ ప్రజల కోసం పోరాడిన పీ.జనార్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అని పిలిచేవారు. ఇప్పుడు నగర అభివృద్ధిని అడ్డుకుంటున్న కేటీఆర్, కిషన్‌రెడ్డిని బ్యాడ్ బ్రదర్స్ అంటున్నా. ఫార్ములా–ఇ రేసులో కేటీఆర్‌పై చార్జ్‌షీట్ వేయడానికి గవర్నర్ అనుమతినివ్వడం లేదు. నిజం చెప్పాలంటే, కేంద్ర–రాష్ట్రాల గోప్య ఒప్పందాల వల్లే అవినీతి దాగుతోంది" అని వ్యాఖ్యానించారు.

**"ఓఆర్ఆర్‌ను పల్లీ, బఠానీల మాదిరిగా అమ్మేశారు"**

ఓఆర్ఆర్‌ను రూ.7,500 కోట్లకే అమ్మేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం మండిపడ్డారు. "మెట్రో విస్తరణ, గోదావరి నీరు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్ వంటి ప్రాజెక్టులకు కూడా అడ్డంకులు సృష్టిస్తున్నారు. మేము వరంగల్, ఆదిలాబాద్‌లకు ఎయిర్‌పోర్టులు మంజూరు చేయించాం. బేగంపేటలో అండర్‌పాస్, కొత్తగూడెం విమానాశ్రయం కోసం ప్రయత్నిస్తున్నాం. 2034 వరకు అవకాశం ఇస్తే 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలబెడతాం" అన్నారు. "బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఉపాధి ఇచ్చిన ప్రాజెక్టు ఏదైనా ఉందా? నగరాభివృద్ధిపై చర్చించాలంటే కేటీఆర్, కిషన్‌రెడ్డి ఎక్కడైనా రండి – నేను సిద్ధంగా ఉన్నా. మూసీ ప్రాజెక్ట్‌కు ఎందుకు అడ్డుపడుతున్నారు? కిషన్‌రెడ్డి ఎందుకు కేటీఆర్‌కు లొంగిపోయారు? 645 చెరువులలో 44 చెరువులను బీఆర్ఎస్ నేతలు ఆక్రమించారు. 127 చెరువులను పాక్షికంగా దోచుకున్నారు" అని సీఎం ఆరోపించారు.

**"ప్రతి ఎన్నిక మా ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమే"**

"ఎన్నిక ఏదైనా – సాధారణమో, ఉపఎన్నికో – ప్రతీదీ మా ప్రభుత్వ ప్రతిష్ఠకు సంబంధించినదే. నేను ప్రతి పోరాటాన్ని నా ఎన్నికల మాదిరిగా తీసుకుంటా. నవీన్ యాదవ్‌ను రౌడీ అంటున్నారు – కానీ గంజాయి కొట్టేవాడు రౌడీనా? పేదల కోసం నిలబడేవాడా?" అని ప్రశ్నించారు. "అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చినా మీకు ఎందుకంత బాధ? నేను సచివాలయానికి రావట్లేదని హరీశ్‌రావు అంటున్నారు – కానీ మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ మా తాతదా? క్యాంపు ఆఫీసులా ఉపయోగిస్తున్నాం. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా" అని రేవంత్ చెప్పారు.

**"బీజేపీకి డిపాజిట్ రాకుండా చూడాలి"**

జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి, "బీఆర్ఎస్‌ను ఓడించి, బీజేపీకి డిపాజిట్ రాకుండా చేయండి. బండి సంజయ్ 75 శాతం హిందువులు బీజేపీకి ఓటు వేయాలని అంటున్నారు. కానీ వారికి డిపాజిట్ రాకపోతే హిందువులంతా బీజేపీకి వ్యతిరేకమని అంగీకరిస్తారా?" అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్‌ను కబళించడానికి హరీశ్‌రావు ఒక్క అడుగు దూరంలో ఉన్నారు. మాగంటి గోపీనాథ్ మరణంపై బండి సంజయ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు – చట్టం తన పని తాను చేసుకుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. మసీదులకు వెళ్లినప్పుడు ముస్లిం సంప్రదాయాలను పాటిస్తాం. ప్రధాని మోదీ కూడా టోపీ పెట్టుకున్నారు, చాలా మంది బీజేపీ నేతలు కూడా అలాగే చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేసేవారిని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఒక మంత్రం.. ఒక శక్తి.. ఒక స్ఫూర్తి



ఢిల్లీలో ఆయన శుక్రవారం స్మారకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల చేసి, సామూహిక గేయాలాపనలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "వందేమాతరం ప్రతి భారతీయుడి హృదయంలోని భావాలను ప్రతిబింబించింది. కానీ 1937లో గేయంలోని ముఖ్యమైన చరణాలను తొలగించడం దురదృష్టకరం. ఆ గాయమే దేశ విభజనకు బీజం వేసింది" అని ఆవేదన వ్యక్తంచేశారు. "ఆ ఆలోచనా విధానం ఈనాటికీ దేశానికి సవాలు విసురుతోంది. యువత ఈ నిజం తెలుసుకోవాలి" అని పిలుపునిచ్చారు. "మన జాతీయ గేయం సమకాలీనత కోల్పోలేదు. నూతన భారతదేశం సేవా స్ఫూర్తితోపాటు రక్షణలోనూ ముందుంది" అని ప్రధాని వివరించారు. "దేశ భద్రతకు ముప్పు తెచ్చే ముష్కరులను అంతం చేయగల సామర్థ్యం మనకుంది. అవసరమైతే మనం దుర్గామాతగా మారగలం" అని స్పష్టం చేశారు. "ముష్కరులు మన వైపు కన్నెత్తి చూసినా వారిని ప్రాణాలతో వదిలిపెట్టమని హెచ్చరించారు." మోదీ మాట్లాడుతూ, "భారతదేశం విజ్ఞానం, సాంకేతికత ఆధారంగా కొత్త స్వర్ణయుగం వైపు పరుగులు తీస్తోంది. బంకించంద్ర చటర్జీ వందేమాతరం రచించిన కాలంలో మన దేశం విదేశీ దోపిడీ, వలస పాలనతో దెబ్బతిన్నది. కానీ ఆయన ఇచ్చిన పిలుపు 'మళ్లీ ఆ స్వర్ణయుగంలోకి ప్రవేశిద్దాం' అన్న ఆశయంతో ఉంది" అన్నారు. "బ్రిటిష్ పాలకులు భారత్‌ను వెనుకబడిన దేశంగా చిత్రీకరించారు. కానీ వందేమాతరం ఆ అబద్ధాన్ని చెరిపేసింది. ఈ గేయం దేశాన్ని తల్లిగా ఆరాధించమని నేర్పింది. తల్లి బిడ్డను కాపాడినట్లు దేశం కూడా తన ప్రజలను రక్షించాలి అనే భావనను బోధించింది" అని ప్రధాని తెలిపారు. 'వందేమాతరం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం" అని మోదీ స్పష్టం చేశారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణం మన లక్ష్యం. ప్రతి విజయ క్షణంలో, ప్రతి సైనిక నినాదంలో వందేమాతరం ప్రతిధ్వనిస్తుంది" అన్నారు. "వన్ ర్యాంక్ వన్ పెన్షన్" పథకం 11 ఏళ్లు పూర్తయ్యాయని, ఉగ్రవాదం, నక్సలిజం, మావోయిస్టు తీవ్రవాదాన్ని ఓడించినప్పుడు మన సైన్యం వందేమాతరం నినదిస్తుందని గుర్తుచేశారు. వందేమాతరం స్మారకోత్సవాలు 2026 నవంబర్ 7 వరకు కొనసాగనున్నాయి. ఈ గేయాన్ని 1875 నవంబర్ 7న అక్షయ నవమి సందర్భంగా బంకించంద్ర చటర్జీ రచించారు. తరువాత ఆయన రాసిన ఆనంద్‌మఠ్ నవలలో ఈ గేయాన్ని చేర్చారు.

## విద్య వ్యాపారం కాదు

ఏది పడితే అది చేస్తే ఊరుకుంటామా? విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే తాటతీస్తాం" అని హెచ్చరించారు. విడతల వారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేస్తాం. కానీ కాలేజీలు మూసివేస్తూ, విద్యను వ్యాపారం చేయడాన్ని సహించం. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడమని మేము చూస్తూ ఊరుకోము" అని ఆయన స్పష్టం చేశారు. సంఘాల పేరుతో పైరవీలు చేస్తున్న యాజమాన్యాలను సీఎం తీవ్రంగా విమర్శించారు. బ్లాక్‌మెయిల్ చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. కొన్ని కాలేజీలు సహకరించాల్సిన బదులు బంద్‌లు పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అరోరా కాలేజీ రమేష్‌కి ఎన్ని అనుమతులు ఇవ్వాలి? వచ్చే ఏడాది ఎన్ని డొనేషన్లు తీసుకుంటారో చూద్దాం. రేపు ఫీజులు అడగకుండా ఉంటారా?" అని ఆయన మండిపడ్డారు. మీరు ఏ రాజకీయ పార్టీతో అంటకాగుతున్నారో మాకు తెలుసు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు...

## ఈ విషయాన్ని జెన్ జీ యువతకు వివరిస్తా: రాహుల్



యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 18–20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.

## ఓవర్‌లోడ్ లారీలకు కఠిన శిక్షలు : ప్రభుత్వం సీరియస్!

**పరిమితికి మించిన లోడ్‌తో తిరిగే లారీల పర్మిట్లు రద్దు దిశగా కసరత్తు**

**గనులు-రవాణాశాఖల సంయుక్త చర్యలతోనే నియంత్రణ సాధ్యం**

**చేవెళ్ల ప్రమాదం తర్వాత ప్రభుత్వంపై పెరిగిన ఒత్తిడి**

**ఓవర్‌లోడ్ లారీలకు భారీ ఫైన్, లైసెన్స్ రద్దు యోచన**

**రీచ్‌ల్లోనే మొదలవుతున్న అక్రమాలు, పర్యవేక్షణ లోపాలు బహిర్గతం**



హైదరాబాద్: చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ప్రభుత్వం కళ్లను తెరిపించింది. పరిమితికి మించిన లోడ్‌తో తిరిగే లారీల అల్లర్లు అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓవర్‌లోడ్ టిప్పర్ కారణంగానే చేవెళ్ల ఘటన జరిగిందని అధికారులు గుర్తించడంతో, ఈసారి కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పరిమితికి మించి సరుకు మోసే లారీలపై కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఓవర్‌లోడ్‌తో పట్టుబడిన ట్రక్కులను సీజ్ చేసి యజమానులకు భారీ జరిమానాలు, డ్రైవర్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు చేపట్టే యోచనలో ఉంది. అదే తప్పు పునరావృతమైతే ఆయా వాహనాల పర్మిట్లు రద్దు చేసి, భవిష్యత్తులో ఇసుక, సిమెంట్, కంకర తరలించేందుకు వీలు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన. ఈ చర్యల విజయవంతం గనుల శాఖ, రవాణాశాఖల సమన్వయంపై ఆధారపడి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ట్రక్కుల్లో సరుకు నింపే దశ నుంచే బరువు పరిమితులను కచ్చితంగా అమలు చేయాలి. ఓవర్‌లోడ్ ట్రక్కులు రోడ్ల మీదకు వస్తే, నిర్వాహకులకు భయం పుట్టించే స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆలోచన కొనసాగుతోంది. ఇప్పటివరకూ ఉన్న నియమాలు కాగితాలపైనే మిగిలిపోయాయి. అధికారుల నిర్లక్ష్యం, అవినీతితో ఓవర్‌లోడ్ వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. అందుకే ఈసారి వ్యవస్థలోనే భయాన్ని సృష్టించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఓవర్‌లోడ్ లారీలు రోడ్డెక్కితే, వాటికి అనుమతిచ్చిన సంబంధిత సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. ఇసుక రీచ్‌ల నుంచే అక్రమాలు మొదలవుతున్నాయని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. వే బిల్లుల్లో చూపించే పరిమాణం, వాస్తవంగా ట్రక్కులో నింపే ఇసుక పరిమాణం వేరుగా ఉంటోందని చెబుతున్నారు. రీచ్ నిర్వాహకులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రైవేట్ మాఫియా కలసి అక్రమాలను కొనసాగిస్తున్నారు. రవాణాశాఖ తగిన తనిఖీ సాధనాలు లేకపోవడం కూడా పెద్ద అడ్డంకిగా మారింది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం

హైదరాబాద్: ప్రైవేట్ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ ఎట్టకేలకు విరమించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సమస్య పరిష్కార దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల సమాఖ్య (ఫతి) బంద్‌ను విరమిస్తున్నట్టు ప్రకటించింది. సమాఖ్య నేతలు అన్ని నిరసన కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించాలన్న డిమాండ్‌తో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థలు ఈ నెల 3వ తేదీ నుండి ఆందోళన కొనసాగిస్తున్నాయి. మొత్తం రూ.1,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సమాఖ్య కోరగా, ప్రభుత్వం ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేసిందని, మరో రూ.600 కోట్లు నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని తెలిపింది. మిగిలిన రూ.300 కోట్లు దశలవారీగా చెల్లిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థలో పారదర్శకత, సమయపాలన పెంచేందుకు ప్రభుత్వం ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసిందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "ఆ కమిటీ నివేదిక త్వరితగతిన రానుంది. దాని ఆధారంగా అవసరమైన సంస్కరణలను చేపడతాం," అని భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రతినెలా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులలో కొంతమేర తప్పనిసరిగా విడుదల చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యాసంస్థల బకాయిల చెల్లింపులో ఆలస్యాలు ఇకపై రాకుండా చర్యలు తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేనపై ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు చేసిన విమర్శల విషయంలో అపార్థాలు తలెత్తాయని ఫతి అధ్యక్షుడు నిమ్మటూరి రమేశ్‌బాబు తెలిపారు. "మేము ఆమెపై ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు. కొన్ని మీడియా సంస్థలు మా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నాయి (సాక్షి కాదు)" అని ఉప ముఖ్యమంత్రికి వివరణ ఇచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల ఫతి సమాఖ్య సంతృప్తి వ్యక్తం చేసింది. "భట్టి విక్రమార్క గారి హామీలు మాకు విశ్వాసాన్ని కలిగించాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మా బంద్ మరియు నిరసనలను తక్షణమే విరమిస్తున్నాం" అని సమాఖ్య నేతలు ప్రకటించారు.

## వికారాబాద్ జిల్లా

## ఫ్యాక్టరీలో పేలుడు.. ఒకరి మృతి

వికారాబాద్ జిల్లా: పరిగి మండలం లక్ష్మీదేవిపల్లిలోని సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో గురువారం రాత్రి ఫర్నేస్ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆలీ, రషీద్ అనే ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని సోమాజిగూడలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ ఆలీ మృతి చెందాడు. రషీద్ చికిత్స పొందుతున్నాడు. నిందితులు ప్రొసీజర్ ప్రకారం పని చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పరిగి ఎస్సై మోహన్ కృష్ణ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## గ్రహణం వీడాలి.. కేసీఆర్ రావాలి: కేటీఆర్

గుప్పించారు. రాష్ట్రానికి, ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి పట్టిన గ్రహణం వీడాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఈరోజు తన ఎక్స్ ఖాతాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా కొనసాగిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ పదేళ్లలో ఐటీ, ఫార్మా సహా అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తాయని, శాంతిభద్రతల పరిరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు ప్రతీ అంశంలోనూ తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి ఫలాలు నగరంలోని ప్రతి పౌరుడికీ అందాయని, హైదరాబాద్ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టామని ఆయన కొనియాడారు. అయితే, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని కేటీఆర్ విమర్శించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. "రాష్ట్రానికి, హైదరాబాదుకు పట్టిన ఈ గ్రహణం వీడాలి. మళ్లీ కేసీఆర్ రావాలి" అంటూ తన పోస్టులో పేర్కొన్నారు.

## రేవంత్ అంధుడైనా కావాలి...
## లేక పిచ్చోడైనా కావాలి: హరీశ్

లేదంటే పిచ్చోడే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. "పిచ్చోడైతే జూబ్లీహిల్స్ ప్రజలు ఆయనను ఎర్రగడ్డలో చేర్చాలి" అని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూం కాలనీ నివాసుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఉత్తమ్ కుమార్‌రెడ్డి వచ్చినప్పుడు కుర్చీలు ఖాళీగా ఉండేవి, కానీ మా సభకు మూడుసార్లు కుర్చీలు తెప్పించినా సరిపోలేదు" అని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ, "మాగంటి గోపీనాథ్ భార్య కన్నీళ్లు పెట్టుకుంటే కాంగ్రెస్ నాయకులు దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు. ఆ తల్లిని పట్టుకుని దుర్మార్గంగా మాట్లాడారు. సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారు" అన్నారు. "కేసీఆర్ అన్నం పెట్టినవాడు, ప్రజల ఇళ్లను కట్టించినవాడు – ఆయనను మర్చిపోవడం కృతఘ్నత" అని ఆయన తెలిపారు. "రేవంత్ ఇచ్చిన హామీలు ఒక్కటీ నిలబడలేదు. మహాలక్ష్మి, తులం బంగారం, స్కూటీ, 2,500 రూపాయలు –ఏదీ లేదు. హామీ ఎందుకు ఇచ్చారు బిడ్డా?" అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. "కేసీఆర్ పెద్ద ఎత్తున ఇళ్లు కట్టించాడు. రేవంత్ మాత్రం ఉన్న ఇళ్లను కూల్చేశాడు" అని మండిపడ్డారు. హరీశ్‌రావు మాట్లాడుతూ, "కేసీఆర్ ముస్లింలను మోసం చేయలేదు. సహాయం చేశాడు. ముస్లింలు సహాయం చేసిన వారిని మర్చిపోరు. రేవంత్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముస్లింలకు క్షమాపణ చెప్పాలి" అన్నారు. "జహీరాబాద్‌లో ఆటోడ్రైవర్ బిడ్డ అయినా కేసీఆర్ ఇచ్చిన ఇళ్లలో నివసిస్తున్నాడు – ఇదే ఆయన మనసు" అన్నారు. 11వ తేదీన జరిగే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు గుద్దితే కాంగ్రెస్ కనుమరుగవుతుంది" అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. "ఇది ప్రజల తీర్పు – రెఫరెండం. రేవంత్ రెడ్డికి దానిని ఎదుర్కొనే ధైర్యం లేదు" అని విమర్శించారు.

## వీధి కుక్కల నియంత్రణపై

## 'సుప్రీం' సీరియస్: రాష్ట్రాలకు కఠిన ఆదేశాలు

రైల్వే స్టేషన్లు, ఆస్పత్రులు వంటి పబ్లిక్ ప్రదేశాల్లో వీధి కుక్కలు రాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. విద్యార్థులు, రోగులు, ప్రజల భద్రతను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత" అని కోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీం ఆదేశాల ప్రకారం ు రెండు వారాల్లోగా మున్సిపల్ అధికారులు కుక్కలు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, భవనాలు, వసతి ప్రాంతాలను గుర్తించాలి. ఆ తర్వాత వాటిని స్టెరిలైజ్ చేసి రీలోకేట్ చేయాలని సూచించింది. "వీధి కుక్కలను అదే ప్రదేశాల్లో తిరిగి వదిలిపెట్టకూడదు. పబ్లిక్ ఏరియాల్లో అవి తిరగకుండా క్రమం తప్పని తనిఖీలు జరపాలి" అని కోర్టు ఆదేశించింది. వీధి కుక్కల నియంత్రణపై ఇప్పటికే సమర్పించిన అమికస్ క్యూరీ నివేదికను తప్పనిసరిగా అమలు చేయాలని సుప్రీం స్పష్టం చేసింది. ఈ నివేదికలో సూచించిన విధానాలు ు స్టెరిలైజేషన్, ఆశ్రయ కేంద్రాల ఏర్పాటు, ఆహార నియంత్రణ, మానవీయ రీలోకేషన్ వంటి చర్యలను తక్షణమే అమలు చేయాలని తెలిపింది. కోర్టు చివరగా హెచ్చరించింది ు "ఈ ఆదేశాలపై అఫిడవిట్ దాఖలు చేయకపోతే లేదా అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు తప్పవు" అని స్పష్టం చేసింది. ప్రజల ప్రాణాలు, భద్రతను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వాల మొదటి కర్తవ్యమని జడ్జీలు వ్యాఖ్యానించారు.

# “జూబ్లీహిల్స్ ప్రజల్లో కాంగ్రెస్ తరంగం స్పష్టంగా కనిపిస్తోంది” : మిద్దెల జితేందర్



సోమాజిగూడ, నవంబర్ 7 (వాయిస్ టుడే ): జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సోమాజిగూడ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాయిస్ టుడే కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ వివరాలు ఇవి..

**ప్రశ్న: ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఎలా ఉంది?**

**మిద్దెల జితేందర్:** ప్రజల్లో స్పష్టమైన మార్పు గాలి వీస్తోంది . గత పదేళ్లలో టీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది. ఇప్పుడు ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం చూపుతున్నారు. ప్రతి కాలనీలో కాంగ్రెస్ పతాకం ఎగురుతోంది. ప్రజలతో మమేకమై పని చేసే అభ్యర్థి కావడంతో నవీన్ యాదవ్‌కి బలమైన మద్దతు ఏర్పడింది.

**ప్రశ్న: తాజా సర్వేలు ఏమి సూచిస్తున్నాయి?**

**మిద్దెల జితేందర్:** ఇటీవలి People's Pulse మరియు Insight Telangana సర్వేల ప్రకారం కాంగ్రెస్ 50–55 ఓటు వాటాతో ముందంజలో ఉంది. బీఆర్ఎస్ 32%, బీజేపీ 11% వద్ద నిలిచాయి. ముఖ్యంగా యువత, మహిళలు, మైనారిటీలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారు.

**ప్రశ్న: బీసీ వర్గాల మద్దతు ఎలా ఉంది?**

**మిద్దెల జితేందర్:** జూబ్లీహిల్స్‌లో బీసీలు సుమారు 30% ఓటు బ్యాంక్. వీరిలో మున్నూరు కాపు, యాదవ, గౌడ, వడ్డెర వర్గాలు అధికం. రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలు 42% రిజర్వేషన్లు, BC వసతి గృహాల పునరుద్ధరణ ం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. ఈసారి బీసీ ఓటు కాంగ్రెస్ పక్షానే కేంద్రీకృతమవుతోంది.

**ప్రశ్న: మైనారిటీ ఓటర్ల ధోరణి గురించి చెప్పండి.**

**మిద్దెల జితేందర్:** జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటర్లు నిర్ణాయక పాత్ర పోషిస్తారు. యూసఫ్‌గూడ, అమీర్‌పేట్ ప్రాంతాల్లో మైనారిటీల మద్దతు కాంగ్రెస్‌కు 70% దాకా ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మైనారిటీ సంక్షేమ బడ్జెట్ గణనీయంగా పెరిగింది. విద్య, ఉపాధి, గౌరవ వేతనాల కార్యక్రమాలు మైనారిటీలలో విశ్వాసాన్ని కల్పించాయి.

**ప్రశ్న: రేవంత్ రెడ్డి నాయకత్వం ఎంత ప్రభావం చూపుతోంది?**

**మిద్దెల జితేందర్:** రేవంత్ తెలంగాణ రాజకీయాల్లో నూతన శక్తిగా ఎదిగారు. ఆయన ధైర్యం, కట్టుబాటు ప్రజల్లో కొత్త ఆశను నింపాయి. “పేదల ప్రభుత్వం” అనే భావనను నిజం చేస్తున్నారు. Smart Hyderabad - 2030 Visionలో జూబ్లీహిల్స్‌ను ఐటీ, హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే ఆయన సంకల్పం ప్రజల్లో ప్రతిధ్వనిస్తోంది.

**ప్రశ్న: ప్రతిపక్షాల విమర్శలపై మీ సమాధానం?**

**మిద్దెల జితేందర్:** ప్రతిపక్షాలు అభివృద్ధి విషయాల్లో మాట్లాడటానికి ధైర్యం చేయలేవు. ప్రజా సమస్యలు వారిని మోసగించాయి. మా ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ హౌసింగ్ పథకం, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ం ఇవే మా సమాధానం. ప్రజలు పని చూసి తీర్పు ఇస్తారు, మాటలు విని కాదు.

**ప్రశ్న: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయంపై మీ అంచనా?**

**మిద్దెల జితేందర్:** ప్రచారంలో చూసిన ఉత్సాహం ఆధారంగా, కాంగ్రెస్ విజయం ఖాయం. నవీన్ యాదవ్‌కి కచ్చితంగా 25,000 మెజార్టీ వస్తుందని నమ్ముతున్నాం. ప్రజలు అభివృద్ధి కోసం ఓటు వేస్తున్నారు, వ్యక్తుల కోసం కాదు.

**ప్రశ్న: చివరగా ప్రజలకు మీ సందేశం?**

**మిద్దెల జితేందర్:** జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్‌పై విశ్వాసం ఉంచారు. ప్రతి ఓటు భవిష్యత్తు కోసం కీలకం. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ మళ్లీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.

**సంక్షిప్తంగా:** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తరంగం స్పష్టంగా కనిపిస్తోంది.

రేవంత్ ప్రభావం – బీసీ, మైనారిటీ ఓటు సమీకరణం – నవీన్ యాదవ్ మద్దతు: ఇవే ఈసారి కాంగ్రెస్ విజయానికి బలమైన మూడు స్తంభాలు.



## హిందూ స్మశానవాటికలో మెరుగైన వసతులు

### హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

హైదరాబాద్,నవంబర్ 07: హిందూ స్మశాన వాటికలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని మెరుగైన వసతులను ఏర్పాటు చేసినట్లు స్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కాచిగూడ హర్రాస్ పెంట లోని హిందూ స్మశాన వాటిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్మశానవాటికకు దహన సంస్కారాలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక గదులను, ప్రజలు కూర్చోవడానికి నూతనంగా గద్దెలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రహ్మణులు దశదిన కర్మలు నిర్వహించడానికి ప్రత్యేక గదులను నిర్మించామని, అదే విధంగా మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సహకారం అందిస్తే స్మశాన వాటికలో ప్రజలకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజ్ కుమార్ విగ్, విజయకుమార్, భీమాగౌని కృష్ణాగౌడ్, కన్నె రమేష్ యాదవ్, నరోత్తమరెడ్డి, అనిల్ కుమార్, డాక్టర్ కొండా శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్, హెల్త్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ

హైదరాబాద్,నవంబర్ 07: నేషనల్ సెంటర్ ఫర్ ఫైర్, హెల్త్ సేఫ్టీ, ఎన్విరాన్ మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆమోదిత ఫైర్, హెల్త్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోగ్రామ్ డైరెక్టర్ ఎ.విమలా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫైర్, ఇండస్ట్రీయల్, హెల్త్ సేఫ్టీ కోర్సుల్లో డిప్లొమా, పీజీ డిప్లొమా, ఎన్విరాన్ మెంట్ కోర్సులో మాస్టర్ డిప్లొమాలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఇంజినీరింగ్ అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు సెల్: 9701496748.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ నవంబర్ 07(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్ 125,126,124 బూతులలో ఇంటింటా ప్రచారంలో బిజెపి నాయకులు ఎంపీ లక్ష్మణ్ మరియు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాటు కలిసి పాల్గొన్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జే.కే శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో రచ్చ చక్రధర్, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా కాంగ్రెస్ నేతలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 07(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంగా తీసుకుని రెహ్మత్ నగర్‌లో ఇంటింటికి కలసి పత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయాలు ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 07(వాయిస్ టుడే): ఈనెల 11వ తారీఖున జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కొల్లూరు డబల్ బెడ్ రూమ్ నివాసుల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి మరియు మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.





## మున్సిపల్ అధికారులతో కలిసి పిఎన్‌టి కాలనీని పరిశీలించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ శుక్రవారం పిఎన్‌టి కాలనీలో మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించి స్థానిక పౌర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా,నివాసితులు అనేక సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో భాగంగా వారు సిసి రోడ్లు వేయాలని, సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడం మరియు అధిక వోల్టేజ్ సమస్యల గురించి ఫిర్యాదు చేశారు. అనంతరం వీధిలైట్లు సరిగ్గా పనిచేయడం లేదని చెప్పడంతో అందుకు సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ రావు, ఈ సమస్యలన్నింటినీ త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చేతన హరీష్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులను అధికారుల దృష్టికి చురుగ్గా తీసుకువెళుతున్నానని, వాటి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని చెప్పారు. నివాసితులు ఏదైనా సమస్యను నివేదించినప్పుడల్లా, సత్వర చర్యలు తీసుకునేలా తాను స్వయంగా ఆ స్థలాన్ని సందర్శిస్తానని ఆమె అన్నారు. అప్సిగూడ డివిజన్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు నేరుగాకాని, ఫోన్ ద్వారా కానీ తెలియజేసే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో డీఈ నాగమణి, ఎలక్ట్రికల్ ఏడీఈ దశరథ్, లైన్‌మెన్ ప్రవీణ్, బీజేపీ నాయకులు బొమ్మగోని రఘుపతిగౌడ్, అల్కాపురి సురేష్, కట్టా భాస్కర్, స్థానికులు ఉప్పలయ్య, నర్సింహులు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా రెహమత్ నగర్ డివిజన్ లో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. డోర్ టూ డోర్ ప్రచారంలో ఆప్యాయంగా పలకరిస్తూ ,ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ సిలిండర్,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని మహిళలకు,వృద్ధులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియా కాంగ్రెస్ నాయకులు భవాని శంకర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ చిల్కా మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

# డయల్ జూబ్లీహిల్స్ లొకేటెడ్ రెసిడెన్సీ ఓట్ ఫర్ బీఆర్ఎస్

## వినూత్న తరహాలో టిఆర్ఎస్ నేతల ప్రచారం




హైదరాబాద్, నవంబర్ 07: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ వినూత్న తరహాలో ప్రచారం నిర్వహించారు. “డయల్ జూబ్లీహిల్స్ లొకేటెడ్ రెసిడెన్సీస్ ఓట్ ఫర్ బీఆర్ఎస్” అనే నినాదంతో ప్లకార్డులను ముద్రించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిదేశించి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఓటర్లను బీఆర్ఎస్ కు ఓట్లు వేసేవిధంగా గోషామహల్ నియోజకవర్గం నుండి తమ బీఆర్ఎస్ నాయకులతో కలసి ఈ కార్యక్రమాన్ని రూపొందించి ఎన్నికల ప్రచారం నిర్వహిసు న్నామన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుండడంతో రాష్ట్రంలో ఉన్న ఆటోడ్రైవర్లు, ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు జూబ్లీహిల్స్ లో ఉన్న తమ వారికి ఫోన్ చేసి బీఆర్ఎస్ కు ఓటు వేయాలని చెప్పేవిధంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. గత 20 రోజులుగా ఉప ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లోని 4 కోట్ల మంది ప్రజలు ఎన్నికల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.ఈ ఉప ఎన్నికలో ఎలాంటి తప్పు జరగకుండా ఉండేందుకుగాను ఆయా ప్రాంతాల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఫోన్ ద్వారా తమ వారినికి తెలియజేసి బీఆర్ఎస్ కు ఓటు వేసేవిధంగా అవగాహన పెంచామన్నారు. కాంగ్రెస్ పాంర్టీ అధికారంలో ఉండడం, అదే మా ఆయుధం, గత ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను నమ్మించి ఆ హామీలను సీఎం రేవంత్ రెడ్డి చెత్త బుట్టలో వేసి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రజలకు మరో మంచి అవకాశం వచ్చిందని, సీఎం రేవంత్ రెడ్డికి మంచి గుణపాఠం చెప్పేవిధంగా ఓటు ద్వారా ప్రజలకు అస్త్రం దొరికిందన్నారు. ఇవి జూబ్లీహిల్స్ ఎన్నికలు కావని, సీఎం రేవంత్ ర వర్సెస్ కేసీఆర్ గా ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల ఎంతో నేర్పరిగా మాట్లాడి మరోసారి ఓటర్లను మోసం చేసేందుకుప్రగల్బాలు పలుకుతున్నారని, జూబ్లీహిల్స్ ఓటర్లు రేవంత్ రెడ్డి కు చెంప చెల్లుమనిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సేవాదళ్ శక్తి ప్రదర్శన

## సోమాజిగూడలో మిద్దెల జితేందర్ ప్రచారం జోరు



హైదరాబాద్, నవంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలోని సోమాజిగూడ డివిజన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నేతృత్వంలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు.

ఎల్లారెడ్డిగూడెం హనుమాన్ టెంపుల్, అంబేద్కర్ నగర్, లా కాలేజ్, శ్రీనగర్ కాలనీ, నాగార్జున కాలనీ, అమీర్‌పేట్ క్రాస్ రోడ్, కమ్మ సంఘం వంటి ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ,

"ప్రజా ప్రభుత్వం %–% ప్రజల అభివృద్ధి" అనే నినాదంతో సేవాదళ్ బృందం ప్రచారం చేసింది.

### ప్రజల అభివృద్ధి పథకాల వివరాలు

జితేందర్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.48 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి యుగం మొదలైంది," అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు:

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్
రైతులకు 2 లక్షల రుణమాఫీ
వైట్ రేషన్ కార్డుల పునరుద్ధరణ
ఇల్లు లేని వారికి ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం ఇళ్లు
10 లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వైద్య సేవలు
బీసీలకు 42% రిజర్వేషన్లు – కాంగ్రెస్ సంకల్పం

జితేందర్ వివరించిన ప్రకారం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని, కానీ కేంద్రం ఇంకా స్పందించకపోవడం విచారకరమని అన్నారు.'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నారు," అని ఆయన స్పష్టం చేశారు.

### టీఆర్ఎస్ వైఫల్యాలు – కాంగ్రెస్ వేగం

"గత 10 సంవత్సరాలు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఏమీ చేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్వల్ప కాలంలోనే ప్రజల అంచనాలకు అనుగుణంగా పనులు ప్రారంభించింది," అని జితేందర్ అన్నారు.

### ప్రచారంలో ఉత్సాహం

సోమాజిగూడ నుంచి అమీర్‌పేట్ క్రాస్ రోడ్ వరకు "గల్లీ గల్లీకి వెళ్లి ప్రజలతో మాట్లాడి, రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాం" అని సేవాదళ్ నాయకులు తెలిపారు. ప్రచార కార్యక్రమంలో సాయిరామ్, రమేష్ గౌడ్, శివశంకర్, భరత్ రెడ్డి, పల్లె శేఖర్, మహిళా కార్యకర్తలు లక్ష్మీ, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## షేక్‌పేట్ డివిజన్‌లోని బిజెఆర్ నగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 07(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్ బిజెఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి వర్షయాదవ్ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ బిజెఆర్ నగర్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమా పథకాలు వాటి లబ్ధి పట్ల క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పార్టీ నాయకులు, ఇంచార్జ్ లు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 150వ వసంతం సందర్భం ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు వందేమాతర గీతాలాపన

కుత్బుల్లాపూర్ నవంబర్ 07( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం డివిజన్ నందు కల ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు స్కూల్ ఛైర్మన్ మరియు ఫౌండర్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యం లో 150 వ వసంతం సందర్భం గా వందేమాతర గీతాలాపన ఘనం గా జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబరు 7న రచించారు అని అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణనినాదంగా ఉపయోగపడింది అని,స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది అని చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి విల్సన్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.




## ఈనెల 9న లాల్ బజార్, అయ్యప్ప టెంపుల్‌లో 15 భాషల్లో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

బషీర్ బాగ్ : నవంబర్ 07 ( వాయిస్ టుడే ) : మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, భారత్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో ఉక్కు మనిషి మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఈనెల 9న సికింద్రాబాద్, తిరుమలగిరిలోని లాల్ బజార్, అయ్యప్ప టెంపుల్ లో 15 భాషల్లో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు భారత్ భారతి (హైదరాబాద్) సౌత్ ఇంచార్జ్ డాక్టర్. మీనాక్షి పద్మనాభన్, సెక్రటరీ డాక్టర్ బృంద, కో ఆర్డినేటర్లు శశికుమార్ , అశోక్ నెడుముడి లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరల్డ్ మలయాళీ కౌన్సిల్ గ్లోబల్ వైస్ చైర్మన్ కన్నట్ సురేంద్రన్, భారత్ భారతి నేషనల్ ప్రెసిడెంట్ వినయ్ పాత్రలై పాల్గొంటారని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ పేరిట భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు ఈ వేదికపై ప్రదర్శిస్తారని తెలిపారు. భాషలు వేరు అయిన భారతీయులందరూ ఒక్కటే అని చెప్పడమే భారత్ భారతి ఉద్దేశమన్నారు. అంతేకాకుండా వందేమాతరం గీతం 150 సంవత్సరాలు అయిన సందర్భంగా 150 మంది చిన్నారులతో నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.



## శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో భూదాన్ పోచంపల్లి శ్రీ పుండరీక భక్త సేవ

హైద్రాబాద్ (వాయిస్ టుడే):దీల్ సుఖ్ నగర్ శ్రీ అష్టలక్ష్మి దేవాలయం లో కార్తీక మాస శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూదాన్ పోచంపల్లి శ్రీ పుండరీక భక్త సేవ సమాజం టీం లీడర్ బొమ్మ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేదాంతం పద్మ, ఆరుట్ల వెంకటలక్ష్మి, మాదాస్తు అరుణ, బొమ్మ గాని రాజమణి, దాచ ప్రవంతి, శీలం సంగీత, కొత్త కళ్యాణి, బడుగు అరుణ, బొమ్మ అపర్ణ దేవాలయంలో జనరల్ సేవలను అందించారు.




ఓయూలో వేతనాల జాప్యాన్ని నిరసిస్తూ తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఓయూ ఎన్జీవోస్ అసోసియేషన్, టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ల ఆధ్వర్యంలో ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు చెల్లించాలి

### బీఆరెస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్

ఓయూ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ధర్నాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని బీఆరెస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగారం ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పోకోడలతో విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని, ప్రైవేట్ యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు చెల్లించాల్సింది పోయి, యాజమాన్యాలను బెదిరింపులకు గుర్చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిరుద్యోగులు, విద్యార్థులు జూబ్లీహిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.



## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ నవంబర్07 వాయిస్ టుడే ప్రతినిధి : లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 80 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా... కంటి శస్త్ర చికిత్స అవసరమైన 40 మందిని పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి వేలాదిమందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహించామని, దీంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు సైతం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోనల్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్, రమేష్ రావు, బి.అంబాదాస్ రావు, బి. రమేష్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా పాల్గొన్నారు.

## ఓయూలో జీతాలు ఆలస్యంపై ఉద్యోగుల నిరసన



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఉస్మానియా యూనివర్సిటీలోని కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగులకు నెల జీతాల చెల్లింపులో ఆలస్యాన్ని నిరసిస్తూ శుక్రవారం ఓయూ పరిపాలన భవనం ఎదుటు ఉద్యోగులంతా నిరసన తెలియజేశారు. ఈ విషయమై ఇప్పటికే ఓయూ రిజిస్ట్రార్ను కలిసి విన్నవించారు. అయినా స్పందించకపోవడంతో ఉద్యోగులంతా కదం తొక్కారు. ఓయూ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయానికి తరలి వచ్చారు. యూనివర్సిటీ అధికారులకు వ్యతిరేఖంగా బైటాయించి కొంత సేపు ధర్నా చేపట్టారు. కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన కార్యక్రమానికి ఎన్జిఓస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖదీర్ ఖాన్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఓయూ కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగులు, టైం స్కేల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంఐఎం పార్టీలో చేరిన పటేల్ కుటుంబ సభ్యులు.. ఎంఐఎం సపోర్ట్ కాంగ్రెస్‌కే..

జూబ్లీహిల్స్ 7 నవంబర్ (వాయిస్ టుడే): రహేమత్ నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్ లో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎంఐఎంలు చేరిన 100 మంది పటేల్ కుటుంబ సభ్యులు.. మీర్జా రియాజుల్ హస్సన్ ఆఫీండీ.. ఎమ్మెల్సీ.తెలంగాణ. మరియు జూబ్లీహిల్స్ ఇంచార్జి అన్వార్ సదత్.సమక్షంలో. ఎంఐఎం పార్టీ లో చేరిన వార్లు ఎంఐఎం అజామ్ పటేల్..మొయిన్ పటేల్.. నయీమ్ పటేల్.. ఫెరోజ్ పటేల్.. ఖాయమ్ పటేల్.. రియాజ్ పటేల్..ఇతరులు పాల్గున్నారు.. ఎంఐఎం లీడర్స్.. సులేమాన్.. ఇస్మాయిల్.. రహీం లాల..లాటీఫ్. .యూసుఫ్ ఇతరులు పాల్గున్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, నవంబర్7(వాయిస్ టుడే)బీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని మోతీనగర్ కమ్యూనిటీ హాల్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపు మరియు కాపు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మ మరియు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ మరియు విశిష్ఠ అతిథిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బీజేపీతో కలసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందన్నారు. ఈసారి ఉమ్మడి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కో ఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైళ్లలో బెదిరించి దోపిడీ చేస్తున్న అంతరాష్ట్ర దొంగ అరెస్టు

సికింద్రాబాద్, నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): రైళ్లలో ప్రయాణీకులను మారణాయుధాలతో బెదిరించి దోపిడీలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న థానేదార్ సింగ్ (36) అనే పాత నేరస్తున్ని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. గతంలో పలు మార్లు జైలుశిక్ష అనుభవించినా అతనిలో మార్పు రాలేదు. జైలు నుంచి బయటకు రాగానే తిరిగి దొంగతనాలకు పాల్పడుతున్న అతన్ని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు శుక్రవారం లాలాగూడలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో రైల్వే ఎస్పీ చందనా దీప్తి మీడియాకు వివరాలు వెల్లడిం చారు. ఉత్తరప్రదేశ్ లోని అలీఘర్ జిల్లా ఖైర్ తాలూకాలోని అర్ని గ్రామానికి చెందిన థానేదర్ సింగ్ 3వ తరగతిలోనే చదు వు మానేశాడు. ఊరిలో జులాయిగా తిరుగుతూ చివరకు 2004లో పూణే రైల్వే స్టేషన్‌కు వెళ్లి అక్కడ రైళ్లలో సిగ రెట్లు స్నాక్స్ అమ్మడం ప్రారంభించాడు. అదే సమయంలో ఈజీ మనీకోసం రైళ్లలో జేబు దొంగతనాలకు పాల్పడటం మొదలు పెట్టాడు. అక్కడే మరో జేబు దొంగతో దోస్తీ కట్టి ఇద్దరు కలిసి వికారాబాద్‌సికింద్రాబాద్–పుణే మధ్య నడిచే రైళ్లలో దొంగత నాలు చేస్తూ తన మకాంనుంచి వికారాబాద్కు మార్చాడు. వికారాబాద్ రైళ్లలో దొంగతనం చేస్తూ నగరానికి వచ్చిన తానే దార్ సింగ్ను బంజారా హిల్స్ పోలీసులు అరెస్టు చేసి 2007లో జైలుకు పంపారు. జైలు నుంచి వచ్చాక తిరిగి దొంగ తనాలు, దోపిడీలకు పాల్పడుతుండగా మహారాష్ట్ర సోలాపూర్ రైల్వే పోలీసులు అతన్ని 2012లో అరెస్టు చేసి జైలుకు పంపారు. 11 నెలలు సోలాపూర్ జైలులో ఉన్నాడు. జైలు నుంచి బయటకు వచ్చాక తన 2014లో తన స్నేహితులు అయిన భోలేనాథ్ పాయకరావు, జావేద్‌లతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేసుకుని, కంట్రీ–మేడ్ పిస్టల్ కొనుగోలు చేసి, రైళ్లలో దోపిడీలు చేశాడు. ఔరంగాబాద్–హైదరాబాద్ ప్యాసింజర్ రైలులో జహీరాబాద్ సమీపంలో జరిగిన దోపిడీ ప్రయత్నం విఫలమైన తర్వాత, వారు ప్రయాణికులపై దాడి చేసి తప్పించుకున్నారు. తరువాత భోలేనాథ్ పాయకరవ్, జావేద్ లను అరెస్టు చేసి, వారి పిస్టల్, కత్తి, థానేదార్ సింగ్ స్కూటర్ ను స్వాధీనం చేసుకోగా థానేదార్ సింగ్ పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. 2019లో వికారాబాద్, రాయచూర్, జహీరాబాద్ ప్రాంతాలలో అనేక దొంగతనాలు, దోపిడీలకు పాల్పడి, కత్తులు బ్లేడ్ల తో ప్రయాణీకులపై దాడి చేశాడు.



2019లో బేగంపేటలో చోరీ కి పాల్పడుతూ పట్టుకునేందుకు ప్రయత్నించిన కానిస్టేబుల్ పై దాడి చేసి పారిపోయాడు. అటు తరువాత పోలీసులు అతన్నిఅరెస్టు చేయగా 39 దోపిడీలు చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి పోలీసులు రూ.16.94లక్షల నగదు, 541 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని చంచల్ గూడ జైలుకు పంపారు. 2021లో జైలు నుంచి బెయిల్‌పై విడుదలై తిరిగి దొంగతనాలు గంజాయి అక్రమ రవాణాను ప్రారంభించాడు. రాయచూర్ పోలీసులు అతన్ని అరెస్టు చేసి జైలుకు పంపారు. మహబూబ్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిటి వారెంట్ కింద ఉండగా, అర్ధరాత్రి తప్పించుకున్నాడు. కాగా థానేదార్ సింగ్ దోపిడి చేసిన తెచ్చిన నగలను కరిగించి బిస్కట్ల రూపంలో తయారుచేసి విక్రయించి వచ్చిన డబ్బులు ఓ క్రికెట్ బుకీతో కలిసి బెట్టింగులు పెట్టాడు. ఇలా దాదాపు రూ.20లక్షలు ఈ క్రికెట్ బెట్టింగులో పోగొట్టుకున్నాడు. కాగా మిగతా డబ్బులను ఉద్దేశ పూర్వకంగా తీసుకుంటూ అతని దొంగతనాలకు ప్రోత్సహిస్తున్న అలీఘడ్కు చెందిన పంకజ్, వికారాబాద్కు చెందిన నందు, ఆగ్రాకు చెందిన సందీప్ మరికొందరిపై కేసులు నమోదు చేశామని త్వరలోనే వారిని అరెస్టు చేసివిచారిస్తామని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు.

వివిధ కేసుల్లో శిక్ష అనుభవించిన థానేదార్సింగ్ ఈ యేడాది మార్చి 5న రాయచూర్ జైలు నుండి విడుదలయి తిరిగి దొంగతనాలు మొదలు పెట్టాడు. ఈ యేడాది అక్టోబర్7 వికారాబాద్ సమీపంలో, ఔరంగాబాద్–గుంటూర్ ఎక్స్‌ప్రెస్ లో ప్రయాణీస్తున్న అంజుమ్ అనే యువతి మొబైల్ ఫోన్,నగలు లాక్కోగా అడ్డుకునేందుకు వచ్చిన ఆమె భర్త సమీర్పై బ్రేడుతో దాడి చేసి గాయపరిచాడు. చంపేస్తానని బెదిరించి ఫోన్, రూ.3వేల నగదుతో రైలు దిగి పారిపోయాడు. ఈ కేసును సవాల్గా తీసుకున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు స్పెషల్ టీమ్గా ఏర్పడి తానేదార్ సింగ్ పై నిఘా పెట్టారు. నగరంలోని భరత్ నగర్ రైల్వే స్టేషన్లో మాటువేసిన పోలీసులు థానేదార్ సింగ్ స్టేషన్లో తిరుగుతున్నట్లు గుర్తించి వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి నాలుగు సెల్ఫోన్లు, రూ.1500ల నగదు, 96 గ్రాముల బంగారం, 43 గ్రాముల వెండి, ఒక చాకుస్వాధీనం చేసుకున్నారు . జైలు నుంచి బయటకు వచ్చాక 2009లోరాజస్థాన్‌కు చెందిన సమీప బంధువు కుమార్తె గుడ్డి దేవిని వివాహం చేసుకున్నాడు. వారికి ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు, ఇద్దరూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని ఓ హాస్టల్లో ఉంటూ చదువు కుంటు న్నారు. కాగా థానేదార్సింగ్ భార్య కూడా గంజాయి విక్రయిస్తూ పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లారు. ఆపరేషన్ బృందంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీబాబు, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్లు నర్సింగ్ రాథోడ్, షేక్ షకీల్ పాషా, హరిప్రసాద్, ఆర్పీఎఫ్ అధికారులు బీఎన్ సింగ్, రవిబాబు,బాలాజీ, త్రిమూర్తులు, రోహిత్‌దాస్, సురేష్, చిరంజీవి లను ఎస్పీ చందనా దీప్తి అభినందించారు.



ఉత్తమ్ కుమార్ రెడ్డి..పద్మావతిలతో కలసి ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య..జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ 168 బూత్ లో ఉత్తమ్ పద్మావతి తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ కి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నవీన్ యాదవ్ కు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. – యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి)

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్

### శుభాకాంక్షలు తెలిపి అభినందించిన సీఎం

కరీంనగర్,నవంబర్ 7(వాయిస్ టుడే): ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించగా,కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా , వినియోగదారులకు,ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అని తెలిపారు .



# నగరంలో రెచ్చిపోతున్న కబ్జాదారులు

**హనుమకొండలో టీఎన్జీవోస్ కాలనీ గ్రంథాలయం కూల్చివేత..**

**అర్ధరాత్రి గడ్డపారలు, సుత్తెలతో కూల్చివేసిన దుండగులు**

**2400 గజాల స్థలంపై కబ్జాదారుల కన్ను..**

**కొద్దిరోజులుగా కబ్జాకు ప్రయత్నిస్తున్న కబ్జాదారులు**

**కెయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసిన కాలనీవాసులు**




ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లాలో కబ్జాదారులు రోజురోజుకు పెట్రేగి పోతున్నారు వారి కబ్జాల దాహానికి అడ్డు అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు గుడి బడి అనే తేడా లేకుండా చివరకు దేవాలయం లాంటి గ్రంథాలయాలను కూడా కూల్చివేస్తు మదమెక్కినట్టు ప్రవర్తిస్తున్నారు కబ్జాదారులు హనుమకొండ జిల్లా వడ్డేపల్లి శివారు టీఎన్జీవోస్ కాలనీకి సంబంధించినటువంటి సర్వే నంబర్ 41 లో గల పార్కు స్థలంలోని గ్రంథాలయాన్ని గురువారం అర్ధరాత్రి కొంతమంది కబ్జాదారులు గడ్డపారలు సుత్తిలతో ధ్వంసం చేశారు 1981లో నాటి టీఎన్జీవోస్ నాయకులు ఎర్ర జగన్నాథరావు వద్దనుంచి సుమారు 13 ఎకరాల భూమిని కొనుగోలు చేయగా 1982 లో టీఎన్జీవోస్ కాలనీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొని ప్లాట్లుగా విభజించారు. ఉద్యోగులకు ప్లాట్ గా విభజించిన అనంతరం మిగిలిన స్థలంలో దేవాయం నిర్మించగా సుమారు 2500 గజాల స్థలాన్ని పార్కు కేటాయించారు. అనంతరం 2008లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుత వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవిలో కొనసాగుతున్న సందర్భంలో చైర్మన్ నాయిని టీఎన్జీవోస్ కాలనీకి గ్రంథాలయాన్ని మంజూరు చేయగా నాడు పార్కు కోసం కేటాయించిన స్థలంలో గ్రంథాలయం కోసం ఒక గదిని నిర్మించడం జరిగింది. నాటి నుండి నేటి వరకు గ్రంథాలయం కొనసాగుతుండగా ప్రతిరోజు అందులోకి అనేకమంది చుట్టుపక్కల పాఠకులు వచ్చి పుస్తకాలు చదువుతూ ఉంటారు. ఇదిలా ఉండగా గత కొద్ది రోజులుగా కొంతమంది కబ్జాదారులు కొన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పట్టుకొని వచ్చి స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న ప్రస్తుత కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు అడ్డుకొని వాగ్వాదం చేయగా వారు వెనక్కి వెళ్ళిపోయారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో కొంతమంది దుండగులు రెండు కార్లలో వచ్చి తమతో తెచ్చుకున్న గడ్డపారలు, సుత్తెలతో గ్రంథాలయం గదిని ధ్వంసం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం టీఎన్జీవోస్ కాలనీవాసులు కొంతమంది అటుగా వెపు వాకింగ్ కు వెళ్లగా ధ్వంసమైన గ్రంథాలయాన్ని చూసి అవాక్కైపోయారు. ఈ విషయాన్ని వెంటనే కాలనీ కమిటీకి తెలియజేయగా ధ్వంసమైన గ్రంథాలయాన్ని పరిశీలించిన టీఎన్జీవోస్ కాలనీ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు వెంటనే కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

**కబ్జాదారులను శిక్షించాలి..**



టీఎన్జీవోస్ కాలనీకి చెందిన గ్రంథాలయాన్ని కూల్చివేసిన కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి. నాడు ఉద్యోగులు పైసా పైసా కూడబెట్టి సొసైటీగా ఏర్పడి టీఎన్జీవోస్ కాలనీని స్థాపించి ఇండ్లు నిర్మించుకున్నారు. 2008 లో గ్రంథాలయం స్థాపించారు. కానీ కొంతమంది దుండగులు నేడు కాలనీకి చెందిన పార్క్ స్థలంలోని గ్రంథాలయాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్య.. పోలీసులు వెంటనే దుండగులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకొని టీఎన్జీవోస్ కాలనీకి చెందిన పార్క్ మరియు గ్రంథాలయం స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ప్రజాసంఘాలతో కలిసి పెద్దఎత్తున అందలోనలు చేస్తామని టీఎన్జీవోస్ కాలనీ పక్షాన హెచ్చరిస్తున్నాం.

**– కక్కిరాల రవీందర్ రావు**

**టీఎన్జీవోస్ కాలనీ అధ్యక్షులు, హనుమకొండ**

## కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కనీస వేతనాలు పెంచాలి: టి. మహేందర్



సికింద్రాబాద్, నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ లో సంవత్సరాలుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలను తక్షణమే పెంచాలని యూనివర్సిటీ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.మహేందర్ డిమాండ్ చేశారు. పెంచకపోతే ఉద్యోగులందరిని సమీకరించి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో కార్మికులు దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనాలు అమలు చెయ్యకపోవడం బాధాకరం అన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీసం జీతాలు ఐన పెంచమని పలుమార్లు కోరిన పెంచటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెరగకపోవడం వలన చాలీచాలని జీతాలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోజురోజుకి నిత్యావసర సరకుల ధరలు పెరుగుతుంటే, చాలని జీతాలతో కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని చెప్పారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యడం లేదని, కనీసం సుప్రీం కోర్టు ఆదేశాలకి అనుగుణంగా కనీస వేతనాలు అయినా అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులందరిని సమీకరించి ఆందోళన, పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.



## యాదగిరిగుట్ట ఆలయ పరిసరాల పరిశీలన

వాయిస్ టుడే / యాదగిరిగుట్టబీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎస్. వెంకట్రావ్,IAS ఆలయ పరిసర ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. ఆలయము, మాడవీధులు, శివాలయము, మెట్ల మార్గము, పుష్కరిణి, ప్రసాద విక్రయ కేంద్రాలు తదితర విభాగాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. భక్తుల కోసం ధర్మ దర్శన క్యూలైన్ సదుపాయాలను పరిశీలించి, ఇంజనీరింగ్ మరియు భద్రతా సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చారు. భక్తులకు ఉచిత ప్రసాదం నిరంతరంగా, నాణ్యంగా అందించేలా అధికారులను ఆదేశించారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీ దృష్ట్యా, రాబోయే సోమవారాలు, శివరాత్రి, ఏకాదశి రోజుల్లో శివాలయంలో కూడా ఉచిత ప్రసాదం ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరిణి వద్ద భక్తుల భద్రత, సౌకర్యాల కోసం సూచిక బోర్డులు, సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసాదం తయారీ, కౌంటర్లను పరిశీలించి లడ్డు, పులిహోర సరఫరా అంతరాయం లేకుండా చేయాలని సూచించారు. కొండపై ఉన్న టెంకాయలు, కార్తీక దీపాల స్టాల్స్ వద్ద ధరలు పరిశీలించి, నిర్ణీత రేట్లకు మాత్రమే విక్రయించాలంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. దయాకర్ రెడ్డి, DEO జె. కృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు పి. నవీన్ కుమార్, మహేష్, శంకర్ నాయక్, SPF RI శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులు కోమటిరెడ్డి , జూపల్లి లతో కలసి ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతి నిధి):– జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా గురువారం రోజు ఉదయం రహమత్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్సైజ్,పర్యటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావులతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆరెస్ పాలనలో చేసిన మోసలు,కాంగ్రెస్ ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలుపుతూ ఓట్లను అభ్యర్థించారు. స్థానిక బిడ్డ నవీన్ యాదవ్ కు ఓటు వేసిగెలిపించాలని కోరారు.



జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్లో సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో ఉత్సవాలలో భాగంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయగీతం గురించి సీఐ ప్రసంగించారు. – ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు

**పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం**

**కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం**

**బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు**

**జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని.. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు పేర్కొన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నామని.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే నాగరాజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని జవహార్ నగర్ బస్తీకి చెందిన సుమారు 500 మంది ఎరుకల సంఘం సభ్యులు,ఇన్చార్జ్ సయ్యద్ ఇంతియాజ్,శివపటేల్, రాయపురం లక్ష్మి,సదానందం, ప్రవీణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధిలో నవీన్ యాదవ్ గెలుపు కీలక మలుపు అవుతుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి,జూబ్లీహిల్స్ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని నాగరాజు విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన స్నాతకోత్సవంలో వివేకానంద విద్యార్థులకు 11 గోల్డ్ మెడల్ పథకాలు

కరీంనగర్,నవంబర్ 07(వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుకున్న ఎనిమిది మంది విద్యార్థులకు 11 గోల్డ్ మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నానకోత్సవం సందర్భంగా వారికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ ని ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో పనిచేసే అధ్యాపకుల శ్రమ,పట్టుదల మరియు విద్యార్థులు అంకితభావం తో చదవడం వలనే ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు.ఈ సందర్భంగా వారిని కళాశాల కరస్పాండెంట్ వి ఆగం రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవోబి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధనపురి సాగర్,విభాగాధిపతులు డాక్టర్ ఆర్ గోపికృష్ణ,డాక్టర్ ఎండి సలీం మరియు అధ్యాపకులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**విద్యార్థుల భవిష్యత్తు ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**



మానకొండుర్, నవంబర్ 07(వాయిస్ టుడే):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మానకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసిస్తూ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కానుస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ పి రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమైందని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయట్లేదని కాలేజీ యాజమాన్యాలు కాలేజీలు మూసివేసిన కూడా ప్రభుత్వం మాత్రం కొంచెం కూడా పట్టించుకోకపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు.అదే కాకుండా రియంబర్స్మెంట్ అడిగిన కాలేజీలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేపిస్తాం అనడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.ఫీజు రీయంబర్స్మెంట్ విద్యార్థులకు ఇచ్చే బిక్ష కాదు అది విద్యార్థుల హక్కు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు రావాల్సిన ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రంలో మంత్రులను, ఎమ్మెల్యే లను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అంబాల సందేశ్, మండల కమిటీ సభ్యులు సంతోష్,రాజేందర్, మంజునాథ్,మహి కృష్ణ,రామ్ చరణ్, నితిన్ పాల్గొన్నారు.





# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

**నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం**

**శ్రద్ధ,క్రమశిక్షణతో లక్ష్యసాధన**

**శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ**

కరీంనగర్,నవంబర్ 07 (వాయిస్ టుడే):నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకుపిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్,ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు.విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం,సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో,విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. విద్యారంగం బోర్డు,చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు.ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు.ప్రతీ విద్యార్థి నైపుణ్యం,నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు.ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు.తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు.అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని, భయాన్ని,అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషితో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.




## కలెక్టరేట్‌లో "వందేమాతరం" గేయాలాపన

కరీంనగర్,నవంబర్ 07 (వాయిస్ టుడే): స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు.ఈ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్,జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితవైద్య శిభిరం సక్సెస్: కొమ్ము గణేష్



కొత్తపల్లి,నవంబర్ 07(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన ఓ ప్రైవేటు ఫర్టిలిటీ సెంటర్ సహకారంతో పెళ్లయి పిల్లలు కానీ దంపతుల కొరకు కొత్తపల్లి వార్డు కార్యాలయలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో సుమారు 20 మంది వరకు పెళ్లయి కొన్ని సంవత్సరాలు గడిచినా కాని వివిధ కారణాల చేత పిల్లలు కలుగని దంపతులు వచ్చి ఈయొక్క ఉచిత వైద్య శిభిరాన్ని ఉపయోగించుకున్నారు.వీరికి ఫర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ వి మీనశ్రీ రోగుల యొక్క సమస్యలు విని వారికి వివిధ రకాల పరీక్షలు చేసి అందుకు సంబంధించిన పరీక్షలు రాశారు. ఉచిత వైద్య శిభిరంలో చూపించుకున్న దంపతులకు సుమారు 7500 రూపాయల పరీక్షలు కేవలం 1000 రూపాయలకే చేశారు. వారి పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా వారికి పూర్తి ట్రీట్మెంట్ ఉంటుందని తెలిపారు.ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్ మాట్లాడుతూ మా సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 మంది దంపతులకు ఉచితంగా వైద్యం అందించినందుకు సంతోషంగా ఉందన్నారు.ప్రథమ చికిత్స వైద్యులంటే సేవాభావం కలవారని. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ప్రథమ చికిత్స వైద్యులను గుర్తించి తగిన శిక్షణలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.మా సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించినందుకు ఫర్టిలిటి సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్,తాజా మాజీ వార్డు సభ్యులు వాసాల రమేష్, గున్నాల రమేష్,ఫర్టిలిటి సెంటర్ మార్కెటింగ్ మేనేజర్ అన్వర్ హుస్సేన్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఎల్లప్పుడు విద్యార్థుల ముందుకు న్యాయ సేవలు




కొత్తపల్లి,నవంబర్ 07 (వాయిస్ టుడే):జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి (హ) లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాజ్యాంగము కల్పించిన హక్కులు మరియు వారి భద్రత కోసం కల్పించిన చట్టాల గురించి వివరించారు.జాతీయ న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100,మాదక ద్రవ్యాల నిరోధక, మరియు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్స్ తప్పకుండా గుర్తుంచుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా బాలికలు అన్ని పరిస్థితులలో ధైర్యంగా ఉండాలని ఏదైనా సమస్య తలెత్తితే తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని లేదా న్యాయ సేవా అధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ కి గాని తెలియజేయాలని సూచించారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అని,చెడు కోసము మొబైల్ వాడడం వలన ఎదుర్కోవలసిన దుష్పరిణామాలను వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆలయంలోని కళ్యాణ మండపానికి భూమి పూజ



కరీంనగర్,నవంబర్ 07(వాయిస్ టుడే): కాశ్మీర్ గడ్డ సాయి కృష్ణ టాకీస్ రోడ్ లో ఉన్న కపిశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మండపంలో మిగిలిపోయిన పనులకు భూమి పూజ కార్యక్రమం చేసి మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎంపీ లాడ్స్ నిధులను విడుదలచేయడంతో పనులను ప్రారంభించినట్టు తెలిపారు.ఈ కమ్యూనిటీ హాల్ లో మిగిలిపోయిన పనులను కూడా దాతల సహకారంతో మరియు ఇతర నిధులను స్వీకరించి పూర్తిస్థాయిలో ఈ కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.కపిశ్వర స్వామి ఆలయంలో మిగిలిపోయిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేయనున్నట్టు తెలిపారు పూర్తిస్థాయిలో అన్ని రకాల వసతులతో కమ్యూనిటీ హాల్ ను మరియు కళ్యాణ మండపాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. గతంలోనే నగరంలో చాలా ఆలయాల్లో కమ్యూనిటీ హాల్స్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీదేవి-చంద్రమౌళి మరియు ఆలయ కమిటీ పెద్దలు కేశవరెడ్డి,బిట్ల కనకయ్య,శంకరయ్య,ఎల్లయ్య, ముత్తయ్య, శ్రీకాంత్,వెంకటేశ్వరరావు, ఆలయ పూజారి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

**జూబ్లీ హిల్స్ ఓటర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు**

మానకొండుర్, నవంబర్ 07(వాయిస్ టుడే): ఈనెల 11వ తేదీన జరుగునున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజకవర్గ ఓటర్లకు పిలుపు నిచ్చారు.జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలోగల 61,62వ డివిజన్లలో ఆయన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ ముస్లీం నేతలు, మానకొండూర్ మండల నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అంతే కాకుండా మసీదుల వద్ద నమాజు వెళ్లి వచ్చిన ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో ప్రతులతోపాటు పార్టీ అభ్యర్థి తాలూకా ఎన్నికల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ



సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.అందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని,అందులో భాగంగా ముస్లిం సామాజికవర్గానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రిపదవి కట్టబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అనాదిగా ముస్లింల పక్షాన ఉంటున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ఈ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రరి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,బండి మల్లేశం,రామిడి తిరుపతి, బి.మహేందర్, సహదేవ్,చిరంజీవి, కనకం కుమార్, రమేశ్, అంకూస్, తాళ్లపల్లి నరేష్ గౌడ్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, మీస సత్యనారాయణ,బోళ్ల మురళీధర్, గుజ్జ రవీందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్, దుద్దెల కుమారస్వామి, తాళ్ల కుమార్, సంగు మల్లయ్య పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనవేత్రం
హైదరాబాద్
శనివారం, 8 నవంబరు 2025

# అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం వెంటనే బస్ డిపో క్రాస్ రోడ్డులోనే పున ప్రతిష్టించాలి

**పురపాలక కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ పురపాలక సంఘం కమిషనర్ టీ మల్లికార్జున్ గౌడ్ కు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి వినతిపత్రం అందజేశారు సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మహ్మదపూర్ గ్రామంలో నిజాం నవాబుల పాలనను ఎదిరించి రజాకార్ల రాక్షసుల నుండి ప్రజలను విముక్తి అసువులు బాసిన అమరజీవి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహాన్ని 2012 సంవత్సరంలో అప్పటి మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి నేతృత్వంలో అప్పటి ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,ప్రస్తుత హుస్నాబాద్ నుంచి ప్రాతినిధ్యం చేస్తున్న మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ అప్పుడు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్న సందర్భంగా అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం ఏర్పాటు చేసినట్లు హుస్నాబాద్ పురపాలక సంఘం కమిషనర్ తాటి మల్లికార్జున్ కు శుక్రవారం నాడు సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా చాడ వెంకటరెడ్డి గుర్తు చేశారు.

అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం గతంలో సిద్దిపేట రోడ్డులోగల ఆర్టిసి బస్ డిపో క్రాస్ రోడ్డులో వెంటనే అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం తిరిగి పున ప్రతిష్టించాలని పురపాలక సంఘం కమిషనర్ ను చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సిద్దిపేట సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి,హుస్నాబాద్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి, నియోజకవర్గ సిపిఐ నాయకులు బత్తుల బాబు,అయిలేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిపిసి ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్ 7: నార్సింగ్ అద్రస్ కన్వెన్షన్ లో జరిగిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మేన కోడలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి, శ్రీను, బాబు, రాజీవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ప్రజా ప్రభుత్వం సన్న బియ్యంతో పాటు చేతి సంచి అందజేత

**ప్రతి రేషన్ కార్డ్ దారునికి ఆరు కేజీల సంచి ఉచితం**

**అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం**
**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి**



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 8 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మరియు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత కొన్ని నెలల కింద ప్రజా పంపిణీ వ్యవస్థ అయినా బియ్యం పథకాన్ని ప్రారంభించింది ...పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో... ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి ప్రతి పేదవాడికి ఉచితంగా సన్నబియ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు అయితే ప్రతి మారుమూల పల్లెలో పట్టణంలో ప్రజలందరూ పేదవారు అట్టడుగు వర్గాలు బలహీనవర్గాలు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నం తినేలా ఉచిత సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రమంతా అమలు చేస్తున్నారు అయితే ప్రతిష్టాత్మకంగా మరో అడుగు ముందుకేసి రేషన్ దుకాణాలలో సన్న బియ్యంతో పాటు ఆరు కేజీల బరువు కలిగిన ఒక ఉచిత సంచిని ప్రతి కార్డుదారునికి అందించడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. కావున ప్రజలందరూ తమ రేషన్ కార్డు యొక్క ప్రింటింగ్ రేషన్ బియ్యం తీసుక వెళ్లడానికి వచ్చినప్పుడుఉచిత సంచిని తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు... ఈ సంచి మహిళలకు చాలా ఉపయోగకరమని కూరగాయలు వివిధ రకాల వస్తువులను మార్కెట్కు వెళ్ళినప్పుడు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమం రాష్ట్రమంతా ఉంటుంది కాబట్టి ప్రతి రేషన్ డీలర్ కచ్చితంగా ప్రతి రేషన్ కార్డ్ దారుణకి ఉచిత సంచిని అందజేయాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## సీనియర్ సివిల్ జడ్జికి పదోన్నతి



హుజూర్ నగర్ నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న రాధాకృష్ణ చౌహన్ కు సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ హుజూర్ నగర్ నుండి బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఇక నుండి సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహించటం తో పాటుగా హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా అలాగే పోక్సో కోర్టు న్యాయమూర్తిగా కూడా అదనపు పూర్తి బాధ్యతలు స్వీకరించాలంటూ ఆ ఉత్తర్వులలో హైకోర్టు రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీలోగా బదిలీ కాపాడిన ప్రాంతం నుండి రిలీవ్ అయి నూతన న్యాయస్థానంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. కాగా ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న రాధాకృష్ణ చౌహన్ కు పదోన్నతి కల్పించడం తో పాటు ఆయనను హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా కూడా నియమించటం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్లాస్టిక్ వస్తువులు వాడితే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం

**పురపాలక సంఘం కమిషనర్ టీమల్లికార్జున్ గౌడ్**



హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో కమిషనర్ టి మల్లికార్జున్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫంక్షన్ హాల్ యజమానులకు , శుభకార్యాలు నిర్వహించే నిర్వాహకులకు పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఫంక్షన్ హాల్ లో ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని, మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, స్టీల్ వస్తువులను వాడకపోతే ఫంక్షన్ హాల్ నిర్వహలకు జరిమాన రూ.10,000/- లేదా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016, మున్సిపల్ చట్టం 2019 మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం , పర్యావరణ అధికారి రవికుమార్ , ఫంక్షన్ హాల్ నిర్వాహకులు క్యాస రామ్ , లక్ష్మారెడ్డి , బి.రాజయ్య గారు,దేవేందర్ రెడ్డి ,బత్తిని మహేందర్ ,కనకయ్య , క్రిస్టయ్య, TLFRP సమత ,జవాన్ లు సారయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు

**సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరిక...**

పెద్దపల్లి జిల్లా: నవంబర్ 7 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే.. కఠిన చర్యలు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ప్రజలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఈరోజు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, గొడవలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ భూమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## డైరెక్ట్ సెల్లింగ్‌తో యువతకు స్వయం ఉపాధి



కరీంనగర్, నవంబర్ 7 (వాయిస్ టుడే): డైరెక్ట్ సెల్లింగ్ ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించాయని ఎనాజిక్ కంగెన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్లు అన్నవేని రమేష్, జాప సతీష్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. కరీంనగర్‌లో కొత్తగా కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ, డైరెక్ట్ సెల్లింగ్ మార్కెట్‌లో ఎనాజిక్ కంగెన్ వాటర్ బిజినెస్ యువతకు ఆర్థికంగా ఎదగడానికి, ఆరోగ్యపరంగా మెరుగ్గా ఉండేందుకు ద్వంద్వ ప్రయోజనం అందిస్తుందని తెలిపారు. కంగెన్ వాటర్ మనిషి శరీరానికి సమతుల్యమైన ఆల్కలైన్ నీటిని అందించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుందని వివరించారు. ప్రస్తుత కాలంలో నీటి కాలుష్యం పెరిగిన నేపథ్యంలో కంగెన్ వాటర్ ఉపయోగం మరింత అవసరమైందని తెలిపారు. ఎనాజిక్ కంపెనీ స్థాపించి 51 సంవత్సరాలు పూర్తిచేసుకున్నట్లు పేర్కొంటూ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఈ నీటిని ఉపయోగించి లాభపడుతున్నారని తెలిపారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన కొత్త ఆఫీసు ద్వారా కస్టమర్లకు సేవలందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలను అందించనున్నామని తెలిపారు. యువత ఆర్థికంగా ఎదగాలనుకుంటే, ఈ కంగెన్ వాటర్ డైరెక్ట్ సెల్లింగ్ బిజినెస్ సువర్ణావకాశమని రమేష్, సతీష్ రెడ్డి, తిరుపతిరెడ్డి ముగ్గురూ సూచించారు.




## లక్ష్యంపై దృష్టి సారించి.. ముందుకు వెళ్లాలి

**- మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి.**

**- మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 07: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనో త్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు/ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీ ఎస్పీ మహేష్ బి. గితే ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గేయాలపన



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 07 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించాడం జరిగింది. వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే , ఇన్స్పెక్టర్ లు రవి, నాగేశ్వరరావు , మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, రాజు,సాయి కిరణ్,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు..

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 07 : రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బండి వీరయ్య అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 1,10,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అక్షర భారతి మోడల్ స్కూల్ ఘనంగా వందేమాతరం గీతం 150 వ వార్షికోత్సవం

**అక్షర భారతి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్**



వాయిస్ టుడే రంగారెడ్డి జిల్లా ఝురాసంగం 7: ఝురాసంగం మండల కేంద్రమైన అక్షర భారతి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు. విద్యార్థులు వందేమాతరం సామూహిక గీతాలాపన చేయడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి గీత రచయిత బంకించంద్ర చటర్జీ ని గుర్తు చేసుకుంటూ వందేమాతర గీతాన్ని సామూహిక గీత ఆలాపన చేశారు. విద్యార్థులు పాల్గొని ఈ వందేమాతరం సామూహిక గీతాలపన సాగించారు. అక్షర భారతి మోడల్ స్కూల్. కరస్పాండెంట్. శ్రీనివాస్. మాట్లాడుతూ.. బంకించంద్ర చటర్జీ 1875 వ సంవత్సరం నవంబర్ 7న వందేమాతరం గీతాన్ని రచించగా స్వతంత్రం లభించిన 1947 ఆగస్టు 15న పార్లమెంట్లో సంగీత విద్వాంసుడు ఓం ప్రకాష్ దాన్ని ఆలపించారని గుర్తు చేశారు. భారతీయుల హృదయాల్లో దేశభక్తిని రగిలించిన ఉద్యమ నినాదమని పేర్కొన్నారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తి, ఐక్యతతో పాటు జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అక్షర భారతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# టి స్యాట్, టి.యస్.జి .హెచ్.యం.ఎ ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ కాంపిటేషన్

## జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం

జమ్మికుంట నవంబర్ 7 (వాయిస్ టుడే): శుక్రవారం రోజున టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాస పోటీలు, క్విజ్ కాంపిటీషన్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.

మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.

జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు, యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చే దిశగా విద్యార్థులు నడుచు కుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సూరేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్, ప్రభాకర్, వరదరాజు,లక్మి, రాం.రాజయ్య, ఎల్లయ్య, జి. తిరుమల, స్వరూప రాణి తదితరులు విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాలను ప్రయోగశాలగా మార్చుకొని, సన్మార్గమున నడుచుకోవాలని కోరుతూ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్స్ అందజేసినారు.

# చెట్టును ఢీ కొట్టిన లారీ.. తప్పిన పెను ప్రమాదం



హుజురాబాద్ నవంబర్ 7 (వాయిస్ టుడే): పట్టణంలోని వరంగల్ – కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు మరోసారి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కరీంనగర్ నుంచి వరంగల్ వైపుగా పల్లీల లోడుతో అతివేగంగా వెళ్తున్న ఓ లారీ... ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని మూలమలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న పెద్ద చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ పెను ప్రమాదంలో లారీ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కాగా లారీ క్యాబిన్ లోపల ఇరుక్కుపోయిన డ్రైవర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. డ్రైవర్ వివరాలు వెంటనే తెలియరాలేదు. దీంతో డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

### ప్రమాదాలకు నెలవుగా మారిన కళాశాల మూలమలుపు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందున్న ఈ మూలమలుపు గత కొన్నేళ్లుగా తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతం. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ వరుసగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో ఇదే మూలమలుపు వద్ద ఓ లారీ బోల్తా పడింది. మరొక లారీ కళాశాల బోర్డును, ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కళాశాల గోడ పూర్తిగా ధ్వంసమైంది. అలాగే మరొక భారీ వాహనం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం ఢీ కొట్టింది. వరుసగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రహదారిపై అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు గానీ, వేగ నియంత్రణ చర్యలు గానీ చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “మానవ ప్రాణం పోతేనే అధికారులు మేల్కొంటారా? అంతవరకు చర్యలు తీసుకోరా?” అని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మొబైల్ దుష్ప్రభావాలపై శస్త్ర పబ్లిక్ స్కూల్ పిల్లలకి అవగాహన సదస్సు

హుజురాబాద్ నవంబర్ 7 (వాయిస్ టుడే) : మొబైల్ వాడకం పిల్లల చదువులో అనాసక్తితో పాటు అనర్థాలకు దారి తీస్తోందని శస్త్ర పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మారబోయిన వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయినీలు నిర్వహించిన మొబైల్ అనర్థాలపై అవగాహన సదస్సు కి ముఖ్య అతిథి గా హాజరై ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు చిన్న వయసులోనే మొబైల్ అలవాటు చేయకుండా చూడాలని సూచించారు. పిల్లలు మేధస్సు పెంచుకునే విధంగా ఇతర పరికరాలు, ఆటలు, విద్యా కార్యక్రమాలు ఉపయోగించాలని తల్లిదండ్రులను కోరారు. మొబైల్ ఎక్కువగా వాడటం వలన జ్ఞాపకశక్తి తగ్గడం, కళ్లపై ప్రతికూల ప్రభావం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

## సావిత్రిబాయి పూలే విగ్రహానికి వినతి



తొర్రూరు, నవంబర్ 7 వాయిస్ టుడే : ఇండ్లు లేని నిరుపేద మహిళలు గత ఆరు నెలలుగా పలు విధాలుగా ధర్నాలు నిరసనలు వినతి పత్రాలు సమర్పిస్తున్న అధికారులకు నియోజకవర్గ ఎమ్మెల్యేకు కనికరం లేకుండా చెవు మీద పేను పారిన చందంగా కూడా లేదా అని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్ ప్రశ్నించారు. శుక్రవారం సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలతో కలిసి మహిళల బ్రతుకులు మార్చిన మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మహిళా ఎమ్మెల్యే అయినా కూడా ఆరు నెలలకు పైగా ఎన్నో విధాలుగా నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు వినతి పత్రాలు అందజేస్తున్న కూడా సాటి మహిళల పట్ల కాస్త కరుణ కూడా చూపడం లేదని మహిళల వద్దకు వచ్చి త్వరలోనే ఇండ్లు పంచుతానని చెప్పిన దాఖలాలు లేవని విమర్శించారు. మహిళల రాతలు మార్చిన సావిత్రిబాయి పూలే ద్వారా అయినా మా మహిళా ఎమ్మెల్యేకు కనికరం కలిగించాలని సావిత్రిబాయి పూలే విగ్రహానికి వినతి పత్రం అందజేశామని అన్నారు. ఇప్పటికైనా ఇండ్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ పూట గడవని పరిస్థితుల్లో ఉన్న పేద మహిళలందరూ కూలికి వెళ్లకుండా డబుల్ బెడ్ రూమ్లో ఇండ్ల స్థలంలోనే నిరసనలు తెలుపుతున్నారని చేతిలో చిల్లి గవ్వలేక ఉప్పిడి ఉపవాసం ఉండి మహిళలు కష్ట నష్టాలకు వచ్చి ఇల్లు దక్కించుకునే వరకు పోరాటం ఆపేది లేదని మహిళలు ముక్తకంఠంతో ఉన్న మహిళల గోడు ప్రభుత్వానికి అధికారులకు ప్రజా ప్రతినిధులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే మంచిదని లేకుంటే చెడ్డ పేరు మూటగట్టుకోవడమే కాకుండా రానున్న ఎన్నికల్లో మహిళలంతా ఏకమై ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు దోనక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సిపిఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, పోరాట కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, రెడ్డబోయిన అరుణ, షమీనా, అమీనా, బండి వసంత, శ్రీరంగం రాధ, బాధ నాగమణి, గద్దల సాయిలు, గద్దల మంజుల, సభ్యులు కొండయ్య, హరికృష్ణ, భరత్, రేణుక, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వందేమాతరం గీతాలపన

హన్మకొండ ( వాయిస్ టుడే ) నవంబర్ 07: కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్సిసి విభాగం 8%ు% గర్ల్స్ బెటాలియన్ కేర్‌టేకర్ అధ్యాపకురాలు వై యశస్విని అలాగే ఎన్సిసి కమాండర్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు వందేమాతరం గీతం 150 సంవత్సరాల సందర్భం పురస్కరించుకొని గీతాన్ని ఆలపించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె .ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. తదనంతరం ఎన్సిసి క్యాడేట్స్ జాతీయ భావాన్ని పెంపొందించేలా భారత్ మాతాకీ జై అంటూ పెద్ద గా నినాదాలు చేశారు. ఎన్సిసి జూనియర్ అండర్ ఆఫీసర్ సాయి తేజ, సుదీప్తి మరియు ఎన్సిసి క్యాడెక్స్ పాల్గొని విజయవంతం చేశారు. మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో దాదాపుగా వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు 500 మంది పాల్గొని వందేమాతరం గీతాలాపన చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ అర్చన, సురేందర్, సాయి తరుణ్, కిరణ్, దీప్తి, వైష్ణవి , జోష్ణ అనూష, కిషన డాక్టర్ వీణ, నాన్ టీచింగ్ సిబ్బంది సంజయ్ సుమన్ ,చాగంటి శ్రీనివాస్, ఫిరోజ్ హుస్సేన్, సాయి కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇంచార్జ్ ఆర్. వెంకటేశ్వర్లు , కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్ ,తాజుద్దీన్ బాబా , తదితరులు పాల్గొన్నారు.



# కివి పాఠశాలలో ఘనంగా వందేమాతర గీతం 150వ దినోత్సవ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 07 : వందేమాతరం రచించబడి ఆలపించబడిన నేటికీ కి 150 సంవత్సరాలు అయినందున ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు కివి పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం అలాగే పాఠశాల పరిసర ప్రాంతాల స్థానికులందరి కలిసి శుక్రవారం ఉదయం 10 గంటలకి వందేమాతర గీతాన్ని కలసికట్టుగా ఆలపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం మరియు స్థానికులు పాల్గొన్నారు



# వివాహ వేడుకల్లోనూ వందేమాతర గీతం...

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 07 : వరంగల్ నగరంలోని రంగశాయి పేటకు చెందిన కానిస్టేబుల్ గోగికార్ శ్రీకాంత్, లక్ష్మిసాయి ల వివాహం శుక్రవారం జరిగింది. ఈ క్రమంలో వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు వివాహ వేడుకల్లో సామూహిక వందేమాతర గీతాలాపన చేసి దేశభక్తిని చాటారు. ప్రతీ ఒక్కరు హక్కులను పొందినట్లే ప్రాథమిక విధులను అదేశిక సూత్రాలను పాటించాలనే ఉద్దేశ్యంతోనే వివాహ వేడుకల్లో వందేమాతరం పాడించామని పెళ్ళిపెద్దలు తెలిపారు.. వివాహ వేడుకల్లో దేశభక్తితో చేపట్టిన కార్యక్రమం పట్ల పలువురు అధికారులు, ప్రముఖులు అభినందలు తెలిపారు.

# ఉపేంద్రాచారి మరణం మైత్రి సంస్థకు తీరనిలోటు



తొర్రూరు, నవంబర్ 7 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు స్వర్గీయ గజ్జల ఉపేంద్ర చారి ఆకస్మిక మరణం మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ కు తీరని లోటని మంత్రి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు జినుగ సురేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన స్వర్గీయ ఉపేంద్ర చారి కుటుంబ సభ్యులను శుక్రవారం మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి మైత్రి అసోసియేషన్ తరపున 30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సమావేశంలో మైత్రి అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మైత్రి సంస్థ కార్యకర్తలతో పాటు, ఇతర అనేక సేవా కార్యక్రమాలు, వివిధ కుల సంఘాల కార్యక్రమాల్లో ఉపేంద్ర చారి ఎంతో చురుకుగా పాల్గొనే వాడని పేర్కొన్నారు. సంస్థ ప్రారంభం నుండి ఇప్పటివరకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో మైత్రి భవన్ నిర్మాణ పనుల విషయంలో ఉపేంద్ర చారి చేసిన కృషి మరువలేనిదని సంస్థ ప్రతినిధులు నివాళులర్పించారు. భవిష్యత్తులో ఉపేంద్ర చారి కుటుంబానికి సంస్థ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఉపేంద్ర చారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ఆయన కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జినుగ విప్లవ రెడ్డి, గడల శ్రీనివాస్, బొల్లు కృపాల్, కుర్ర శ్రీనివాస్, దేవేందర్, గట్టు ప్రభాకర్, గట్టు నాగార్జున, అక్కెర శంకర్, తుమ్మల మల్లేశం, తుమ్మల జనార్ధన్, సాంబరాజు, ఓలేటి వెంకటాచార్యులు, సంపత్ రెడ్డి, కేశెట్టి ప్రవీణ్, సంగ ఉపేందర్, ఉపేంద్ర చారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు కోర్టులో లీగల్ సర్వీసెస్ డే



తొర్రూరు, నవంబర్ 7 వాయిస్ టుడే : ఈనెల 9వ తేదీన లీగల్ సర్వీసెస్ దినాన్ని పురస్కరించుకొని, సెలవుల దృష్ట్యా ముందస్తుగా శుక్రవారం తొర్రూరు కోర్టు ఆవరణలో లీగల్ సర్వీసెస్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధిక సంస్థ చైర్మన్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువుగానున్న ప్రజలు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు, తదితరులకు ఉచితంగా న్యాయసేవాధికార సంస్థ అందించే న్యాయసేవలపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, ఈనెల నిర్వహించబోయే మెగా లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ కేసులను పరిష్కరించుకొని ప్రశాంత జీవనం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ లింగాల శ్రీనివాస్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్కే ఘణపురం, ట్రెసరర్ మాదగాని నాగరాజు, న్యాయవాదులు వల్ల ఐలోని,బానోత్ లాలు, తొనుకునూరి సైదులు, మంగళపల్లి యాకేందర్,తలారి గౌస్,రమేష్, పోలీసులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల ద్వారా విజ్ఞానం

## – నీట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే ఉదయ్ కుమార్



హన్మకొండ ( వాయిస్ టుడే ) నవంబర్ 07: విద్యార్థులు క్విజ్ పోటీలో పాల్గొనడం ద్వారా వారిలో విజ్ఞానం పెంపొందించు కోవచ్చని వరంగల్ నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె ఉదయ్ కుమార్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్ లో ట్రై సిటి విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన బహుమతుల ప్రధానోత్సవనికి ముఖ్య అతిథిగా హాజరైన డా కే ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, మానవ మేధస్సు ఎంతో గొప్పదని, సూపర్ కంప్యూటర్ల ను సైతం నడిపించేది మనిషి మేధస్సే అని అయన అన్నారు. బి వి పి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సౌత్ రీజినల్ సంస్కార్ కన్వీనర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కేరిర్ మెరుగుపరచుకోవడానికి భారత్ వికాస్ పరిషత్ క్విజ్ పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీల్లో ఒక్కొ పాఠశాల నుండి నలుగురు విద్యార్థుల చొప్పున 11 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు బి వి పి కార్యదర్శి కే. సత్యనారాయణ తెలిపారు. ఈ క్విజ్ పోటీలకు క్విజ్ మాస్టర్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. నాగరాజు,డా. స్నిగ్ధ, వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్వీనర్ వివేకానంద ప్రసాద్, బి వెంకట రెడ్డి, విసి రామారావు, పాఠశాల డైరెక్టర్ వి వెంకటరమణ పాల్గొన్నారు. క్విజ్ పోటీలో గెలుపొందిన విజేతల్లో సీనియర్ విభాగంలో శారద హై స్కూల్ ప్రథమ బహుమతి, ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ద్వితీయ, డే ఫడైల్ హైస్కూల్ తృతీయ, బహుమతులు సాధించారు. జూనియర్స్ విభాగంలో శారద హై స్కూల్ ప్రథమ, స్టాండర్డ్ హైస్కూల్ ద్వితీయ, రిషి హై స్కూల్ తృతీయ బహుమతి సాధించరని బీవీపీ కార్యదర్శి కే సత్యనారాయణ తెలిపారు.